# స్వయంకృతం

- డా.కె.పద్మలత

‘ఇలా ఎందుకు జరిగింది?’


ప్రొద్దుటినుండి మురళీకృష్ణ అలా ఎన్నిసార్లు అనుకున్నాడో తెలీదు.

‘సమాజంలో నా పేరు ప్రతిష్ఠలేం కావాలి’ మళ్ళీ అనుకున్నాడు. విజ్జి ఇలా చేస్తుందనిగాని, తననింత మనోవ్యధకు గురిచేస్తుందనిగానీ కలలో కూడా అనుకోలేదు.


ఉదయం నుండి మురళీకృష్ణ తన గదిలో కూర్చుని ఆలోచిస్తున్నాడు. మధ్యాహ్నం భోజనానికి పిలిచినా వెళ్ళలేదు. ఇంతకీ అతడి విచారానికి కారణం విజ్జి అనబడే అతని కూతురు విజేత వ్రాసిన ఉత్తరమే. టీపాయ్ పైన పడివున్న ఉత్తరాన్ని మళ్ళీ తీసి చదివాడు.

డాడీ!

నా ఫ్రెండ్ కావ్య వాళ్ళ అన్నయ్యా వినీత్‌ను మీకొకసారి పరిచయం చేసాను. గుర్తుండే వుంటుంది. మేమిద్దరం ప్రేమించుకున్నాం. పెళ్లి చేసుకోవాలనుకుంటున్నాం. మా పెళ్లికి మీరంగీకరించరు. ఆ విషయం నాకు తెలుసు. అందుకే ఇంటినుండి వెళ్లిపోతున్నాను. మేమెక్కడికీ పారిపోవడంలేదు. మా పెళ్లికి మీరు అంగీకరిస్తే ఇంటికి వచ్చి మీతోపాటు వుంటాం. లేదంటే ఇద్దరం ఏదైనా ఉద్యోగం చేసుకుని బ్రతుకుతాం. డాడీ! మీరేమీ అనుకోకపోతే మిమ్మల్నొక ప్రశ్న అడుగుతాను. మీరు తెలుగు సినీ పరిశ్రమలో ఒక పెద్ద ప్రొడ్యూసర్, డైరెక్టర్ కూడా. నాకు తెలిసినంతవరకు దాదాపు ఇరవైపైనే సినిమాలు తీసి వుంటారు. సినిమాల్లో కుల మతాలకు, అంతస్తులకు అతీతంగా హీరో హీరోయిన్ల ప్రేమ వుండాలని చూపిస్తారు. కానీ నిజ జీవితంలో మాలాంటి వాళ్ళ ప్రేమను మీరెందుకు అంగీకరించరు? అంటే మీరు కూడా సినిమాల్లో విలన్లలాంటివాళ్ళేనా? నిజానికి మీరంటే నాకు చాలా గౌరవం, అభిమానం ఉన్నాయి. అమ్మను, మిమ్మల్ని వదిలి ఉండడం నాకిష్టం లేదు కూడా. అందుకే మీరు కనుక మా ప్రేమను, పెళ్లిని ఒప్పుకుంటే కావ్య వాళ్ళ ఇంటికి ఫోన్ చేయండి. ఇద్దరం వచ్చేస్తాం. లేదంటే మా దారిన మమ్మల్ని వదిలేయండి. చిన్నప్పటి నుంచీ ఒకే కూతుర్నని నన్నెంతో ప్రేమతో








## ఆత్మవిశ్వాసం

కొన్ని సంఘటనలు జీవితంలో మార్పుకి దోహదం చేస్తాయి. అమితాబ్ తనయుడు అభిషేక్‌తో చెట్టాపట్టాలేసుకు తిరిగిన కరిష్మా ఆ బంధాన్ని తెంచుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి తెగ ఆరాటపడుతోంది. కెరీర్‌లో నిలదొక్కుకోవడానికి ఆమె కృషి ప్రారంభించింది. రోజురోజుకీ బాలీవుడ్‌లో పోటీ పెరిగిపోతున్న తరుణంలో తన ట్రాక్‌ని మార్చడానికి ఇప్పటి నుంచే ప్లాన్‌లు గీస్తోందామె. ఇంతకుముందు తిరస్కరించిన పాత్రల్లో నటించడానికి ఆమె నిర్మాతలు, దర్శకులు చుట్టూ తిరుగుతోంది. పెళ్లితో తన జీవితం మారిపోతుందని భావించిన కరిష్మాకి రివర్స్‌గేర్‌లో పెళ్ళే కాకుండా పోయింది. అంతా మన మంచికే అన్నట్టుగా ఇదంతా తన భావిజీవితానికి పునాది అంటోంది కరిష్మా. ఆమె మాటల్లో ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. ఆమె ఇంత త్వరగా ఆ షాక్‌నించి కోలుకుంటుందని ఎవ్వరూ ఊహించి ఉండరు. బెస్టాఫ్ లక్ కరిష్మా.




పెంచారు. నేనేది అడిగినా కాదనకుండా ఇచ్చారు. ఇప్పుడు కూడా నా ఇష్టాన్ని అర్థం చేసుకుని సహృదయంతో అంగీకరిస్తారని ఆశిస్తూ, క్షమించమని కోరుతూ

మీ

విజ్జి

"డామిట్, నిండా పద్దెనిమిదేళ్ళు కూడా లేవు. డిగ్రీ ఫస్టియర్ చదువుతోంది. పెద్ద ఆరిందలాగా ఉత్తరం వ్రాసింది.

ఈ విషయం అప్పుడే బయటకు పొక్కనీయవద్దని ఇంట్లోవాళ్ళకు హుకుం జారీ చేసినా ఇంకా భయంగానే ఉంది. ఒకటి రెండు రోజుల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే తన పరువు గంగ పాలవుతుంది. ఆ వెధవ తన డబ్బు, హోదా చూసి దీని వెంట పడ్డాడు. ఈ పిచ్చిది అర్థం చేసుకోకుండా అది తన మీద ప్రేమే అనుకుంటోంది.

ఆలోచనలతో తల బద్దలవుతోంది.

ఇంతలో తలుపు తోసుకుని అతని భార్య సత్యవతి కాఫీ కప్పుతో లోపలికొచ్చింది.

"కనీసం కాఫీ అయినా తాగండి" వణుకుతున్న గొంతుతో భయంగా అంది. ఉదయం నుండి ఏడ్చినట్టుగా ముఖం ఉబ్బిపోయి వుంది.

"ఊ..." కోపంగా భార్యవైపు చూసి కప్పు తీసుకుని కాఫీ తాగాడు. ఆమె మౌనంగా నుంచుంది. ఖాళీ కప్పు తీసుకుని భయంగా "కావ్య వాళ్ళింటికి ఫోన్ చేద్దామా" అడిగింది.

విసురుగా, కోపంగా లేచి భార్య దగ్గరకు వచ్చి "ఇంకొక్క మాట మాట్లాడితే నిన్ను చంపేస్తాను. అసలు ఇదంతా నీవల్లనే జరిగింది. ఒక్క పిల్లను కూడా సరిగ్గా పెంచలేకపోయావు. ఆడపిల్లకు మంచి చెడు చెప్పాల్సిన బాధ్యత తల్లిదేకదా. అదేం చేస్తోందో, ఎక్కడ తిరుగుతోందో పట్టించుకోనక్కర్లేదా! శుభ్రంగా తిని కూర్చుంటున్నావా?" గట్టిగా అన్నాడు.

ఆమె మాట్లాడకుండా కన్నీళ్ళు తుడుచుకుంటూ కిటికీ దగ్గరకెళ్లి బయటకు చూస్తూ నిలుచుంది.

"అన్నయ్యా! లోపలికి రావచ్చా?" మురళీకృష్ణ చెల్లెలు వసుంధర డోర్ దగ్గర నిలుచుని అంది.

"రామ్మా..." బలవంతంగా నవ్వు పులుముకుంటూ అన్నాడు. దీపావళి పండక్కి రమ్మని చెల్లెల్ని, బావగారిని, మేనల్లుడిని పిలిపించుకున్నాడు. పండుగ రెండురోజులు సరదాగా గడిచిందనుకునేలోపు ప్రొద్దునే ఈ పిడుగుపాటు. పాపం... ఇవాళంతా చెల్లెలుతో, బావగారితో మాట్లాడడం కుదరనేలేదు అనుకున్నాడు.

"స్నానం చేసి క్రిందకురా అన్నయ్యా. భోజనం చేద్దాం. ఉదయం నుండి మీరిద్దరూ ఏం తీసుకోలేదు" మెల్లగా అంది వసుంధర.

"ఆకలిగా లేదమ్మా" అని "వసూ! విజ్జి ఎంత పని చేసిందో చూడు" అన్నాడు.

"చిన్నపిల్ల అన్నయ్యా. తెలిసీ తెలియని వయసులో ఏదో నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు దాన్ని ఎట్లా సరిదిద్దాలో మనం ఆలోచించాలి కానీ భోజనం మానేసి కూర్చుంటే సమస్య పరిష్కారం కాదు కదా."

"అంటే.. కొంపదీసి నన్ను దగ్గరుండి వాళ్ళ పెళ్లి చేయమంటావా ఏంటి?" వ్యంగ్యంగా అన్నాడు. మళ్ళీ తనే "అసలు వాళ్ళ వయసెంత? ఇద్దరిదీ కనీసం డిగ్రీ కూడా పూర్తి కాలేదు. అసలు దాని భవిష్యత్తు గురించి ఎన్ని కలలు కన్నాను. దాన్ని బాగా చదివించాలని, మంచి హోదాలో ఉన్న వ్యక్తిని చూసి పెళ్లి చేయాలని అనుకున్నాను. ఇప్పుడది..." గొంతు బొంగురుపోయింది దుఃఖంతో.

"దానికి కారణమెవరు అన్నయ్యా!"

"ఇంకెవరు మేమే. మా పెంపకం అంత గొప్పగా ఏడిచింది" భార్యవైపు కోపంగా చూస్తూ అన్నాడు.

"ఇందులో వదిన తప్పేమీలేదు. తను కూడా అందరు తల్లులలాగే పెంచింది. ఒకరకంగా తప్పు నీదే. స్వయంకృతం" మెల్లగా అంది వసుంధర.

"నాదా?" ఆశ్చర్యంగా అన్నాడు.

"అవును. నీదంటే... నువ్వు, నీలాంటి సినీ నిర్మాతలు, దర్శకులందరిదీను."

"బావుంది. మనింటి సమస్యకు సినీ నిర్మాతలు, దర్శకులందరినీ కారణం చేసి విమర్శిస్తావా?"

"అన్నయ్యా! ఇది కేవలం మనింటి సమస్య మాత్రమే కాదు. ప్రస్తుతం ఎన్నో కుటుంబాల్లో ఇలాంటి సమస్య కనిపిస్తోంది. మనదాకా వచ్చింది కాబట్టి ఆ బాధేంటో మనకిప్పుడు అర్థమవుతోంది."

"స్పష్టంగా చెప్పు వసూ" మురళీకృష్ణ చిరాగ్గా అన్నాడు.

"అన్నయ్యా! ఇప్పుడొస్తున్న సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాలు ఎలా వుంటున్నాయి? యువతరాన్ని పెడదారి పట్టిస్తున్నాయి. వాళ్ళకు చదువుకన్నా, భవిష్యత్తుకన్నా ప్రేమే ముఖ్యమని చూపిస్తున్నారు. మొన్నటికి మొన్న నువ్వు స్వయంగా నిర్మించి డైరెక్షన్ చేసిన 'నువ్వే కదా నాకిష్టం' సినిమాలో ఏం చూపించారు? వీటి ప్రభావం యువతీ యువకులపై పడుతుందా లేదా? ఇదొక్కటే కాదు, ఇప్పుడొస్తున్న సినిమాలలో తొంభైశాతం ఈరకమైన సినిమాలే. క్షమించు అన్నయ్యా. నిన్ను బాధపెట్టడం నా ఉద్దేశ్యం కాదు.. అసలు నా కోపం నీమీద కాదు, ఇలాంటి సినిమాలు నిర్మిస్తున్న, ప్రోత్సహిస్తున్న వారందరి మీద'' అంది వసుంధర.

"వసూ! సినిమా నిర్మాణం కూడా ఒక బిజినెస్సే. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి సినిమా తీసినప్పుడు ప్రేక్షకులు వేటినైతే రిసీవ్ చేసుకుంటారో, ఎలాంటి వాటికి ట్రెండ్ వుందో గమనించి వాటినే తీస్తాము.

కానీ ఆదర్శాలు చూపిస్తే, ఆ సినిమా నడవకపోతే ఎంత నష్టం! ఇందాక నువ్వు చెప్పిన 'నువ్వే కదా నాకిష్టం' వల్ల కోట్లరూపాయల లాభం వచ్చింది. అందుకని మళ్ళీ ఒక లవ్ స్టోరీనే సినిమా తీయడానికి ప్లాన్ చేస్తున్నాను. తప్పేముంది?'' అన్నాడు.

"మరీ ఆదర్శాలు చూపించమనట్లేదు. కానీ కాలేజీ నేపథ్యంగా సినిమాలు తీసేటప్పుడు విద్యార్థులకు చదువు, కెరీర్ ముఖ్యమని, ఆ తరువాతే ప్రేమ, పెళ్లి గురించి ఆలోచించాలని చెప్పొచ్చు కదా. కేవలం నీ బిజినెస్ గురించే ఆలోచిస్తే ఎలా? హీరోయిన్ల డ్రెస్సింగ్ మరీ అంత ఘోరంగా వుండడం అవసరమా? మీలాంటివారివల్ల ఎంతమంది పిల్లలు తప్పుదారి పడుతున్నారో మీకు తెలుసా?'' ఆవేశంగా అంది వసుంధర.

మురళీకృష్ణ మాట్లాడలేదు. అతని భార్య వసుంధర వైపు మెచ్చుకోలుగా చూసి 'ఎంత బాగా మాట్లాడుతుంది' అనుకుంది.

"అన్నయ్యా! రేపు ఉదయం మేము వెళ్లిపోవాలనుకుంటున్నాం. అందుకే కాసేపు నీతో మాట్లాడాలని ఇలా వచ్చాను కానీ నిన్ను బాధపెట్టడానికి కాదు.''

"అప్పుడే వెళ్లిపోతారా వసూ! ఈ సమస్య ఏదో ఒక కొలిక్కి రాకుండా మమ్మల్నిలా వదిలేసి వెళ్తారా? బాధగా అన్నాడు.

"అన్నయ్యా! అసలు నువ్వేం చేయాలనుకుంటున్నావు'' సూటిగా అడిగింది.

"అదే అర్థం కావడంలేదు. వాడికి కనీసం డిగ్రీ కూడా పూర్తి కాలేదు. దీని చదువు మొదట్లోనే వుంది. వాళ్ళకు పెళ్ళేంటి?'' చిరాగ్గా అన్నాడు.

"అదే సినిమాల ప్రభావం మరి. నా అభిప్రాయమైతే కావ్య వాళ్లింటికి ఫోన్ చేసి వాళ్లిద్దరినీ ఇంటికి రమ్మందాం. తరువాత వాళ్ళతో ముందు చదువు పూర్తి చేయమని, తరువాత వాళ్ళ అభిప్రాయం ప్రకారమే పెళ్లి చేస్తామని చెబుదాం. చూద్దాం ఏమంటారో! అంతకన్నా వేరే మార్గం లేదు. అదీకాక నలుగురిలో పడితే పరువు పోవడం తప్ప ఏం జరుగుతుంది?''

"నేనూ అదే అనుకుంటున్నాను వసూ'' భర్త వైపు భయంగా చూస్తూ అంది సత్యవతి.

"అంతేనంటావా?'' మెల్లగా అన్నాడు.

"మీ బావగారు కూడా అదే బావుంటుంది అన్నారు మరి.''

"సరే! మీరందరూ అదే అభిప్రాయంలో ఉంటే చేసేదేం వుంది. వసూ! నువ్వే ఫోన్ చేసి మాట్లాడు. రేపు మీరు వెళ్లడానికి వీల్లేదు. రెండు రోజులాగి వెళ్దురుగానీ'' అన్నాడు.

ఇంతలో ఫోన్ రింగయింది. నిర్లిప్తంగా ఫోన్ ఎత్తాడు మురళీకృష్ణ.

"సార్! నేను సుబ్రహ్మణ్యాన్ని. మనం తీయబోయే కొత్త సినిమా మళ్ళీ టీనేజ్ లవ్ స్టోరీనే తీయాలనుకున్నాం కదా. తన దగ్గర మంచి కథ వుందని, మనకు వినిపిస్తానని అప్పారావుగారు అంటున్నారు సార్. మనం కాదంటే భీమాజీగారికి ఇచ్చేస్తారుట. రేపు కూర్చుందామా సార్'' అన్నాడు.

"సుబ్రహ్మణ్యం! నేనిప్పుడు టీనేజ్ లవ్ స్టోరీని సినిమాగా తీయదలచుకోలేదు'' అన్నాడు.

"సార్! అదేంటి!'' ఆశ్చర్యంగా అన్నాడు సుబ్రహ్మణ్యం.


"అదంతే!'' ఫోన్ పెట్టేసాడు.

అతనివైపు వసుంధర, సత్యవతి మెచ్చుకోలుగా చూసారు.

'తనదాకా వస్తే కానీ తెలీలేదు' అని మనసులో అనుకుని-

"రా అన్నయ్యా! భోజనం చేద్దాం'' అంది వసుంధర.

★



## వింటర్ వాకర్

ఉష్ణ దేశాలలో మంచులో నడవడం ఆహ్లాదకరంగానే వుంటుందికానీ కాలు జారిపడితేనే ఇబ్బంది. ఒక్కోసారి కాళ్ళు విరగ్గొట్టుకోవడం కూడా జరుగుతుంది. అది వేరే సంగతి. అయితే ఇలా మంచులో నడవడానికి ఈజీగా ఉండడం కోసం రష్యాలోని జాన్అంశ్ అనే అతను వింటర్ వాకర్‌ని తయారు చేసి అమ్మడం మొదలుపెట్టాడు. పిల్లలు, ఆడవాళ్ళు, మగవాళ్ళు కూడా ఈ వింటర్ వాకర్ ఉపయోగించడంలో తెగ ముచ్చట పడిపోయి కొనేసుకుంటున్నారు. అయితే మన కరెన్సీలో దాని వెల నూట యాభై రూపాయలు మాత్రమే. మంచు కురిసే ఆహ్లాద వాతావరణంలో నడవడం ఇష్టమైన వాళ్ళందరూ ఈ వాకర్‌నే వేసుకుంటున్నారు. టోటల్‌గా ఇతని వ్యాపారం మూడు వాకర్లు, ఆరు వింటర్స్‌గా సాగిపోతోంది. అదీ తెలివంటే!

– శశి

